



మాట్లాడుతున్న కడియం కావ్య



హనుమకొండ చౌరస్తా రోడ్ షోకు హాజరైన ప్రజలు

మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

యుద్ధంలో అండగా నిలవండి..

- మోదీకి వరంగల్ మిర్చి ఘాటు తగలాలి..
- విభజన చట్టం హామీలను తుంగలో తొక్కాడు..
- జవాబిచ్చాకే ఆయన వరంగల్‌లో కాలుపెట్టాలి..
- బీజేపీ, బీఆర్‌ఎస్ రెండూ ఒక్కటే..
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- హనుమకొండ చౌరస్తాలో కార్నర్ మీటింగ్

హనుమకొండ సిటీ/ వరంగల్ సిటీ, మే 7: ప్రధాన మంత్రి మోదీ నియంత పాలన అంతానికి తాను చేస్తున్న యుద్ధానికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమ్మక్క-సారలమ్మ, ప్రజాకవి కాళోజీ, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్, కేయూ పోరాట బిడ్డల స్ఫూర్తి, పోరుగడ్డ ఓరుగల్లు పౌరుషాన్ని మరోసారి చాటేలా తన పక్షాన నిలవాలని అభ్యర్థించారు. ఢిల్లీ సుల్తాన్‌లకు వరంగల్ మిర్చి ఘాటు తగలాలని సూచించారు. వరంగల్ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం రాత్రి హనుమకొండ చౌరస్తా, వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టరు కడియం కావ్య ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగుల్లో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌పై పదునైనా వాగ్బాణాలు సంధిస్తూ ప్రసంగించారు. ఓరుగల్లు పోరాట చరిత్రను వల్లవేస్తూ ప్రసంగాన్ని ఆరంభించారు.

మే 13న జరిగే లోక్‌సభ ఎన్నిక యుద్ధంలో బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు ఓరుగల్లు పోరాట స్ఫూర్తిని రుచి చూపించాలని పునరుద్ఘాటించారు. దేశంలో నియంత పాలన అంతానికి సాగిస్తున్న పోరాటంలో ఓరుగల్లు ప్రజలు అండగా నిలవాలని పదే పదే విజ్ఞప్తి చేశారు. పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్‌ఎస్ తెలంగాణకు అన్యాయం చేశాయని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. 2014 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు క్రమంలో విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను ప్రధానమంత్రి మోదీ తుంగలో తొక్కాడన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీతో పాటు తెలంగాణలో ఐటీఆర్ కారిడార్, ఐఐటీ ఏర్పాటు తదితర హామీలను మోదీ విస్మరించారన్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ బీజేపీని నిలదీయలేదని విమర్శించారు. ఇద్దరి కారణంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.

విభజన చట్టంలో వరంగల్ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీల విస్మరణ ఎందుకు జరిగిందో స్పష్టం చేశాకే ప్రధానమంత్రి మోదీ నగరంలో అడుగు పెట్టాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నిక ప్రచారం కోసం వరంగల్‌కు మోదీ ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని విరుచుకుపడ్డారు. వరంగల్ అభివృద్ధి వరాలను మోదీ గుజరాత్‌కు తరలించాడని విమర్శించారు. 'మామునూరు ఎయిర్‌పోర్టును బీజేపీ పట్టించుకోలేదు.. స్మార్ట్‌సిటీకి నిధులు మంజూరు చేయలేదు.. మాస్టర్‌ప్లాన్ లేదు.. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఇవ్వలేదు.. కాజీపేట రైల్వే డివిజన్‌గా అభివృద్ధి లేదు.. విభజన చట్టం హామీల అమలు లేదు.. వేయిస్తంభాలు, రామప్ప ఆలయాలకు అంతర్జాతీయంగా గుర్తింపు పొందినా నిధుల జారీ లేదు..' ఇలా వరంగల్‌ను దిక్కులేకుండా చేసిన మోదీ ఓట్లు అడిగేందుకు ఎలా వస్తున్నారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ ఇవ్వలేదు.. బీఆర్‌ఎస్ అడగలేదు.. ఇలా వరంగల్ అభివృద్ధిని రెండు పార్టీలు తొక్కి పెట్టాయని మండిపడ్డారు. పదేళ్ల మోదీ పాలనలో వరంగల్ అభివృద్ధికి ఒక్క ప్రాజెక్టు కూడా రాలేదన్నారు.



బీజేపీతో బీఆర్‌ఎస్ రహస్య ఒప్పందం

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్‌ఎస్ రహస్య ఒప్పందాన్ని కుదుర్చుకుందని సీఎం ఆరోపించారు. డమ్మీ అభ్యర్థులను బరిలో నిలిపి బీజేపీ గెలుపుకోసం బీఆర్‌ఎస్ అంతర్గతంగా సహకరిస్తోందన్నారు. బీజేపీలోకి ఆరూరి రమేశ్‌ను సీఎం కేసీఆర్ పంపించి ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిపాడని చెప్పారు. బీఆర్‌ఎస్ నుంచి డమ్మీ అభ్యర్థిగా, దిష్టిబొమ్మలా సుధీర్ కుమార్‌ను బరిలో దించారని విమర్శించాడు.

ఎర్రబెల్లి, అరూరి అనకొండలు

వరంగల్‌ను ఎర్రబెల్లి, ఆరూరి రమేశ్ వంటి అనకొండలు పట్టిపీడిస్తున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూములు మింగే అనకొండల నుంచి ప్రజలను రక్షించాల్సి ఉందన్నారు. వీరి నుంచి విముక్తి కల్పించాలనే సంకల్పంతోనే పరిస్థితులు అనుకూలించకపోయినా ప్రచారానికి వచ్చానన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కటై ప్రజలను వంచించే కుట్రలను తిప్పికొట్టే యుద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మే 13న జరిగే ఎన్నికలను తెలంగాణ వర్సెస్ గుజరాత్ ఫైనల్స్‌గా అభివర్ణించారు. ఈ 'దంగల్‌'లో వరంగల్ పౌరుషాన్ని చాటాలని, యుద్ధంలో తనకు సహకరించాలని రేవంత్‌రెడ్డి కోరారు.

పోరాటం చేసి అధికారంలోకి వచ్చా..

కేసీఆర్.. నేను అల్లాటప్పా కాదు.. పదేళ్లు పోరాడి అధికారంలోకి వచ్చా.. అంటూ రేవంత్‌రెడ్డి భావోద్వేగంతో ప్రసంగించారు. తెలంగాణను దగా చేసి మోదీ కాళ్ల వద్ద కేసీఆర్ తాకట్టు పెట్టాడని మండిపడ్డారు. కేసీఆర్‌కు నీతి జాతి లేదంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఓడినా ఆయనలో మార్పు రాలేదన్నారు. వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను లక్ష మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జి రేవూరి ప్రకాశ్‌రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఎమ్మెల్యేలు నాగరాజు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జన్ను పరంజ్యోతి తదితర నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే భద్రత, ప్రగతి

- ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్
- ములుగులో భారీ ప్రదర్శన



జోరువానలో ములుగులో బీజేపీ ర్యాలీ దృశ్యం

ములుగు, మే 7 : దేశప్రగతి, భద్రత బీజేపీతోనే సాధ్యమని, మారుమూల గ్రామాల్లో అభివృద్ధి వెలుగుల కోసం పనిచేస్తున్న నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిని చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ కోరారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ఓటేస్తే ప్రయోజనం ఉండదని, ప్రపంచ దేశాలలో భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చుతున్న బీజేపీకి ఓటేసి అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావుతో కలిసి మంగళవారం సాయంత్రం ములుగులో భారీ ప్రదర్శన నిర్వహించారు. కాషాయ జెండాలు చేతబూని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకాగా డప్పు, డోలు, బంజారా నృత్యకళాకారుల ప్రదర్శనలతో ర్యాలీని హోరెత్తించారు. ఓపక్క వర్షం కురుస్తున్నప్పటికీ శాంతి స్థూపం నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు ప్రదర్శన ఉత్సాహంగా కొనసాగింది. సీతారాంనాయక్ మాట్లాడుతూ.. తాను ఎంపీగా ఉన్న సమయంలో ములుగు ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించానన్నారు. జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు, రామప్పకు యునెస్కో గుర్తింపుకోసం శక్తివంచనలేకుండా పని చేశానన్నారు. ఈ ప్రాంత బిడ్డనైన తనను గెలిపించాలని కోరారు. తాను ప్రసంగిస్తుండగా మసీదు నుంచి నమాజ్ వినిపించడంతో కొద్దిసేపు ఆగిపోయారు. బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదని అన్నారు. తాను బీఆర్‌ఎస్‌ను మోసం చేయలేదని, కేసీఆరే తనను వంచనకు గురిచేశారని అన్నారు. ఉద్యమ కారులను విస్మరించిన కేసీఆర్ తీరును బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇప్పటికైనా గుర్తించి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, చింతలపూడి భాస్కర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఈదురుగాలుల బీభత్సం



చిన్నగూడూరుకు వెళ్లే రోడ్డులో కూలిన చెట్ల తొలగింపును పర్యవేక్షిస్తున్న రూరల్ ఎస్సై దీపికారెడ్డి

మహబూబాబాద్ అగ్రికల్చర్, మే 7 : మహబూబాబాద్ జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం నుంచి బలమైన ఈదురుగాలులు వీచాయి. అక్కడక్కడా వర్షం కురిసింది. పలు గ్రామాల్లో ఇండ్ల పైకప్పులు లేచిపోగా, కరెంట్ స్తంభాలు వంగిపోయాయి. రోడ్లపై చెట్లు కూలడంతో కొన్నిచోట్ల ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. కొద్దిసేపు ఎండకొడుతూ, మరికొద్దిసేపు బలమైన ఈదురుగాలులు వీచాయి. సాయంత్రం కల్లా ఆకాశంలో దట్టమైన మబ్బులు చేసి, ఏకధాటిగా గాలులు వీస్తూ.. ఉరుములు, మెరుపులు మెరుశాయి. కేసముద్రం, మహబూబాబాద్‌లో ఓ మోస్తారు వర్షం పడింది. ఈదురుగాలులకు పెనుగొండ క్రాస్‌రోడ్డు వద్ద చెట్టు విరిగి, ప్రధాన రహదారిపై పడడంతో బస్సులు, వాహనాలు నిలిచిపోయాయి. వరంగల్ వైపు నుంచి మహబూబాబాద్‌కు, మానుకోట నుంచి వరంగల్ వైపువెళ్లే ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో కొద్దిసేపు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కురవి మండలం రాంచంద్రాపురంలో బలమైన ఈదురుగాలులు వీడయంతో పలు ఇళ్ల పైకప్పులు లేచిపోయి నేలమట్టమయ్యాయి. రెండు కరెంట్ స్తంభాలు వంగిపోయి, వైర్లు తెగి కిందపడ్డాయి. కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మారిపెల్లి రాములు రేకులషెడ్డు లేచిపోయి నేలమట్టమైంది. గార్ల మండలం రామకృష్ణాపురం మంగలితండా గ్రామంలో గాలివాన బీభత్సానికి

మిగతా 8వ పేజీలో



మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

కేసీఆర్‌ది దూరదృష్టి పాలన

- రేవంత్‌ది దొంగ బుద్ధి పాలన
- బీఆర్‌ఎస్ అభ్యర్థి 50 వేల మెజారిటీతో గెలుస్తాడు..
- కడియంను నేనే రాజకీయాల్లోకి తీసుకొచ్చా..
- ఆరు నెలల్లో సర్కారు కూలుతుంది..
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఐనవోలు మండలంలో ముఖ్యకార్యకర్తల సమావేశం

8



డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న దీపాదాస్‌మున్షీ

బలరాంనాయక్ గెలుపు ఖాయం

- భారీ మెజార్టీ కోసం కష్టపడి పని చేయండి
- కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్‌మున్షీ

మహబూబాబాద్, మే7 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు ఖాయమని, భారీమెజార్టీ కోసం కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపాదాస్‌మున్షీ సూచించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో మంగళవారం మానుకోట పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరుపై చర్చించి తగు సూచనలు చేశారు. అంతా కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జీ దీపాదాస్‌మున్షీ విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల తరహాలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని చెప్పారు. రైతుబంధు అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో పడడడంతో వారు ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. గెలిచే సీట్లలో మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ముందు వరుసలో ఉందని, అత్యధిక మెజార్టీ కోసం పని చేయాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అహర్నిశలు శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం దీపాదాస్ మున్షీని కాంగ్రెస్ శ్రేణులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్, మానుకోట, ఇల్లందు, పినపాక ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

WANTED
Wanted Female Inchagre cum English Faculty who has Experience in Mathematics, Science and EVS for Primary Section in Reputed English Medium School, Hanamkonda.
Cont : 9849188181

బీఆర్‌ఎస్, బీజేపీ బూటకపు మాటలను నమ్మొద్దు

- మోదీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుంచి తరమికొట్టాలి
- రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం
- బ్లాక్ కాంగ్రెస్ సమావేశంలో మంత్రులు సీతక్క, తుమ్మల



నాలుగు మండలాల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఏటూరునాగారం, మే 7: బీఆర్‌ఎస్, బీజేపీ నాయకుల బూటకపు వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస కల్యాణ మండపంలో పార్టీ ఏటూరునాగారం మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన బ్లాక్ కాంగ్రెస్ పరిధిలోని ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, తాడ్వాయి మండలాల ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క, రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖమంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బాలరాం నాయక్ హాజరయ్యారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా, పార్టీ గెలుపు కోసం కష్టపడే ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుంటానని, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నికల్లో బీజేపీ మాట ఇచ్చి తప్పిన విషయం ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేశామన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసిందని ఆరోపించారు. రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్నిస్తే రూ.7లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని, మిషన్ భగీరథ పేరుతో రూ.వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. అనంతరం వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలు తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీతక్కను అత్యధిక మెజారిటీతో గెలిపించినట్టే దానికి రెట్టింపు మెజారిటీతో బలరాంనాయక్‌ని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ మాట్లాడుతూ.. దేశ రాజకీయల్లో బీఆర్‌ఎస్, బీజేపీ కుమ్మక్కై పనిచేస్తున్నాయని కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకొని అప్పుల కుప్పలా మార్చారన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానీ కావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మంత్రులు సీతక్క, తుమ్మల ఆధ్వర్యంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా యూత్ అధ్యక్షుడు బానోతు రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ. అయ్యుబ్ ఖాన్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చామంతి కిషోర్, తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మంగపేట మండల పార్టీ అధ్యక్షుడు జయరాం రెడ్డి, కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు ఎమ్డీ. అప్సర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ. ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ పాల్గొన్నారు.

బిల్ట్ ఫ్యాక్టరీని పునుద్ధరించి.. మండలాన్ని అభివృద్ధి చేస్తాం : సీతక్క

మంగపేట : పదేళ్ల క్రితం ఖాయిలాపడ్డా బిల్ట్ ఫ్యాక్టరీని పునుద్ధరించి మంగపేట మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు, సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భద్రాద్రి-కొత్తగూడెం, ములుగు జిల్లాల సరిహద్దు మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి నుంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మైల జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీని మంత్రి సీతక్క ప్రారంభించి మాట్లాడారు. ములుగు నియోజిక వర్గ అభివృద్ధి తన బాధ్యత న్నారు. ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్‌ను ఆశీర్వాదించాలని, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలన్నారు. కులాల, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తుందని, మోదీ ప్రభుత్వాన్ని రెచ ఢిల్లీ నుంచి తరిమికొట్టాలని, రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ మాయమాటలు చెప్పారని మండిపడ్డారు. బ్రాహ్మణపల్లి నుంచి దోమేడ, తక్కళ్లగూడెం, చింతకుంట, తిమ్మాపురం, రామచంద్రునిపేట, రాజుపేట, రమణక్కపేట, వాడగూడెం, పాలాయిగూడెం, చుంచుపల్లి కొత్తమల్లూరు, మల్లూరు, తిమ్మంపేట, చెరుపల్లి, బోరునర్సాపురం, గంపోనిగూడెం, కమలాపురం వరకు ద్విచక్ర వాహనాల ర్యాలిని నిర్వహించారు. ఈ క్రమంలో సీతక్క రాజుపేట, కమలాపురం, మంగపేట తదితర గ్రామాల్లో కార్నర్ మీటింగుల్లో మాట్లాడి బీఆర్‌ఎస్, బీజేపీలు ప్రజలను మోసం చేస్తున్నాయని, ఆ మోసాలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ తాను గతంలో కేంద్రమంత్రిగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి ఏంతో కృషి చేశానని, మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, నియోజికవర్గం, బ్లాక్, మండల, గ్రామనాయకులు పాల్గొన్నారు. బైక్‌ర్యాలి సందర్భంగా రామచంద్రునిపేట, రాజుపేట, తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్, బీజేపీ ఇతర పార్టిల నుంచి సువూరు 100 మంది మంత్రి సీతక్క సమక్షంలో చేరారు.

WANTED TEACHERS
We are looking for enthusiastic innovative and qualified teachers to handle the subjects for the following.
Pre-Primary : ✦ Mother Teachers for Nursery ✦ L.K.G. ✦ U.K.G.
Primary : ✦ Hindi ✦ Social ✦ Science
High School : ✦ Maths ✦ Physics ✦ Social
Non-Teaching : ✦ P.E.T (Male-1, Female-1) ✦ Librarian-1 ✦ Computer & DTP Operator-1 ✦ Receptionist-1 (Female)
Fluency in English is Mandatory.
Walk-in-Interview on 09-05-2024 (Thur) to 11-05-2024 (Sat)
KARUNYA JYOTHI HIGH SCHOOL
Vill & Mdl : Nallabelly, Dist : Warangal - 506349
Cell : 9000750715, 8074991901, 9703588281

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232


ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఏ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ 70ఎంఎం ఏ/సి - కూకట్‌పల్లి | రాజధాని 70ఎంఎం ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణపద్మావతి ఏ/సి - కాచిగూడ
శ్రీరాములు 70ఎంఎం ఏ/సి - మూసాపేట | శ్రీలక్ష్మి క.మం ఏ/సి - అల్వాల్ | పృథ్వి 70ఎంఎం ఏ/సి - కాటేదాన్
శ్రీరమణ 70ఎంఎం ఏ/సి - అంబర్‌పేట్ | తాళ్కూరి 70ఎంఎం ఏ/సి - ఇసిఐఎల్ | సూపర్ 70ఎంఎం ఏ/సి - బాలాపూర్
సప్తగిరి 70ఎంఎం ఏ/సి - వనస్థలిపురం | ఇంద్రనాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | సాయిపూజా 70 ఎంఎం ఏ/సి - సూరారం
ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

SUMMER FUN BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల
నంది అవార్డుకు ఎంపికైన చిత్రం



మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30 | మహేశ్వరి 70ఎంఎం - మహేశ్వరం
ADVITHEEYA ENTERTAINERS 9391176659

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ 70 ఎంఎం - ఘట్‌కేసర్ 11.15,2.30,6.15,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

మేడిగడ్డను పరిశీలించిన జస్టిస్ పీసీ ఘోష్

● అరగంట పాటు పర్యటన.. పలు అంశాలపై అధ్యయనం ● కుంగుబాటుకు గల కారణాలు, సాంకేతిక పరమైన అంశాలపై ఆరా


బ్యారేజీలో కుంగిన 20వ పిల్లరు వద్ద వివరాలు తెలుసుకుంటున్న జస్టిస్ పీసీ ఘోష్

మహదేవపూర్ రూరల్/కాటారం, మే 7: కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని జ్యుడీషియల్ కమిషన్ ఛైర్మన్, సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి పినాకి చంద్ర ఘోష్ మంగళవారం సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిన నేపథ్యంలో మంగళవారం నీటిపారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. మధ్యాహ్నం 1.40 గంటలకు మేడిగడ్డకు చేరుకున్న ఆయన బ్యారేజీ వంతెన పైనుంచి కుంగిన పిల్లర్లను పరిశీలించిన అనంతరం వంతెన కింద కుంగుబాటుకు గురైన 7వ బ్లాకులోని 19, 20, 21వ పిల్లర్లను పరిశీలించిన ఆయన మధ్యాహ్నం 2.11 గంటలకు అంబట్‌పల్లిలోని ఎల్అండ్‌టీ క్యాంపు కార్యాలయానికి చేరుకుని భోజన విరామం తీసుకున్నారు. సుమారు గంటన్నర పాటు ఎల్అండ్‌టీ క్యాంపు కార్యాలయంలోనే ఉన్న ఆయన సాయంత్రం 4 గంటలకు తిరిగి కాళేశ్వరాలయంలో దర్శనానికి వెళ్లారు.

త్వరలోనే పూర్తిస్థాయిలో విచారణ చేపడతాం : పీసీ ఘోష్

కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ బ్యారేజీ నిర్మాణ సంస్థకు పలు సూచనలు చేసినట్లు తెలిసింది. 'బ్యారేజీ నిర్మాణం చేసింది మీరే. దానిని పునరుద్ధరించాల్సిన బాధ్యత కూడా మీపైనే ఉంది' అని సంస్థ ప్రతినిధులతో వ్యాఖ్యానించినట్లు సమాచారం. బ్యారేజీ నిర్మాణ సమయంలో సాంకేతిక పరమైన అంశాలకు సంబంధించి పలు విషయాలను క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ వెంకటకృష్ణతో పాటు ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీలో 19, 20, 21వ పిల్లర్లను పరిశీలించిన ఆయన పగుళ్ళ, బ్యారేజీ దెబ్బతినడానికి గల పరిస్థితులపె ఆరా తీశారు. అనంతరం అంబట్‌పల్లిలోని ఎల్అండ్‌టీ క్యాంపు కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడిన పీసీ ఘోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగానే మేడిగడ్డ బ్యారేజీని క్షేత్ర స్థాయిలో పరిశీలించామన్నారు. అయితే ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై అభిప్రాయం ఏంటని విలేకరులు అడగగా ఆ నివేదిక ఇంకా తమ వద్దకు రాలేదని, రాగానే దానిని విశ్లేషిస్తామని తెలిపారు. బ్యారేజీ పరిశీలనలో ఏదైనా లోపాన్ని గుర్తించారా.. అని మరో విలేకరి ప్రశ్నించగా తానేమీ ఇంజనీర్‌ను కాదని.. కుంగుబాటుకు గల కారణాలను ఇప్పుడే గుర్తించలేమన్నారు. త్వరలోనే సాంకేతిక నిపుణులతో కలిసి పూర్తి వివరాలు సేకరిస్తామని తెలిపారు. జస్టిస్ వెంట ఈఎన్‌సీ జనరల్ అనిల్‌కుమార్, ఈఎన్‌సీ నాగేందర్‌రావు, కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే, సీఈ సుధాకర్‌రెడ్డి, ఈఈ తిరుపతిరావు, డీఈఈ సురేష్, ఎల్అండ్‌టీ ప్రాజెక్టు మేనేజర్ రజనీష్ తదితరులున్నారు.


బ్లాక్-7లో పరిశీలన చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


ఫిరోజ్ పాషా మృతదేహం

వరంగల్ క్రైం, మే 7: అనుమానాస్పద స్థితిలో మహ్మద్ ఫిరోజ్ పాషా(37) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సుబేదారి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ రంగశాయిపేటకు చెందిన మహ్మద్ రబ్బాని పెద్ద కుమారుడు ఫిరోజ్‌పాషా తాగుడుకు బానిసకావడంతో అతడి భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. తాగుడు మానేసిన ఫిరోజ్ పాషా ఆటో నడుపుకుంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి ఒక మహిళ రబ్బానికి కాల్ చేసి మీ కుమారుడు న్యూశాయంపేట రోడ్డుపై చనిపోయి ఉన్నాడని చెప్పింది. వెళ్లి చూసిన రబ్బాని రోడ్డుపై తీవ్రగాయాలతో మృతి చెందిన వ్యక్తి తన కుమారుడు ఫిరోజ్ పాషా అని గుర్తించి పోలీసులకు పిర్యాదు చేశాడు. రబ్బాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

మహిళలు సామాజిక సేవ చేయడం

అభినందనీయం

● సైబర్ క్రైమ్ ఏసీపీ కుంజ విజయ్‌కుమార్
● చక్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖులకు సన్మానం


వివిధ రంగాల్లో రాణిస్తున్న ప్రముఖులను సన్మానిస్తున్న చక్రి ఫౌండేషన్ సభ్యులు

హనుమకొండ చౌరస్తా, మే 7: సామాజిక సేవలో మహిళలు ముందుకు రావడం అభినందనీయమని వరంగల్ సైబర్ క్రైమ్ ఏసీపీ కుంజ విజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళా రంగాలలో రాణిస్తున్న ప్రముఖులకు చక్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ లక్ష్మీపురంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో చక్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఛైర్మన్ చెట్టిపల్లి దేవిక అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఏసీపీ విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేవిక భర్త పేరున ఫౌండేషన్ స్థాపించి సామాజిక సేవలు చేయాలనే ఆలోచన రావడం అభినందనీయమన్నారు. విశిష్ట అతిథి, తెలంగాణ బీసీ సంఘం నాయకురాలు లయన్ పద్మజాదేవి మాట్లాడుతూ.. భర్తను కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పటికీ స్వయం శక్తితో ఎదిగి సామాజిక సేవ చేయటానికి దేవిక ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని ఆమె కొనియాడారు. ప్రత్యేక అతిథి బాల మానస మహా విద్యాపీఠం గురువర్యుడు లక్ష్మీనారాయణ గురు భవానీ మాట్లాడుతూ.. ఎన్నో రుగ్మతలు ఎదుర్కొని సామాజిక సేవలో ముందుకు సాగుతున్న దేవిక ఒక వ్యక్తి కాదని ఆమె ఒక శక్తి అని కొనియాడారు. దేవికను ఆదర్శంగా తీసుకొని మహిళలు సేవ రంగాలలో రాణించాలని ఆయన కోరారు. చక్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఛైర్మన్ చెట్టిపల్లి దేవిక మాట్లాడుతూ.. సమాజంలో పేదలు పడుతున్న బాధలను పంచుకోవాలనే ఉద్దేశంతో కరోనా సమయంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. స్వయం ఉపాధిలో కొన్ని కుంటుంబాలకు, మహిళలకు, చేయూతనివ్వడంతో పాటు వృద్ధులు, అనాథలు, మానసిక వికలాంగులకు, అంధులకు సహాయ సహకారాలను అందిస్తున్నామన్నారు. భర్త లేడనే బాధను దిగమింగుకొని సామాజిక సేవ చేయాలనే సంకల్పంతో పెద్దలు, మిత్రుల, సహకారంతో చక్రి ఫౌండేషన్ స్థాపించి సేవచేస్తూ సమాజంలో ప్రతీ నిరుపేద కళ్లలో ఆనందం చూడటమే తన లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో రాణిస్తున్న 35మంది ప్రముఖులను చక్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్కరించి మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వర్, విశ్వ కవి సిరాజోద్దీన్, రమేష్, ఫౌండేషన్ బాధ్యులు శ్రావణి, రాహుల్, శిల్ప, మౌనిక, అభి ఉదయ్, కృష్ణ, కీర్తి, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారంలో బల్లి

కేయూ కామన్ మెస్‌లో ఘటన.. ఆందోళనకు దిగిన విద్యార్థులు



హాస్టల్ ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థులు, చట్నీలో పడిన బల్లి

వరంగల్ ఎడ్యుకేషన్, మే 7: కాకతీయ యూనివర్సిటీ కామన్ మెస్‌లో ఉదయం పూట అల్పాహారం చట్నీలో బల్లి పడింది. ఈ ఘటన మంగళవారం చోటు చేసుకుంది. దీంతో విద్యార్థులు ఆందోళనకు గారు. హాస్టల్స్ డైరెక్టర్ పర్యవేక్షణ లేకపోవడంతోనే హాస్టల్స్ సిబ్బంది పరిశుభ్రత పాటించడం లేదని, మూడు నెలలుగా మెస్ బిల్లులు రూ.2వేలు దాటుతోందని ఆరోపించారు. నాసిరకం, నాణ్యతలేని కిరాణ సామగ్రితో తయారైన భోజనాలు చేయాల్సి వస్తోందని వారు హాస్టల్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కామన్ మెస్‌కు తాళం వేసి విద్యార్థులు ఆందోళన చేశారు. మెస్‌లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని డైరెక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. చట్నీలో బల్లి పడటానికి కారణ మైన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో డైరెక్టర్ శ్రీనివాస్ రావు పూర్తి విచారణ జరిపి ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకుం టామని హామీ ఇవ్వడంతో విదార్థులు ఆందోళన విరమించి భోజనం చేశారు.

కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి

విద్యుత్ అధికారులకు ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి ఆదేశాలు

హనుమకొండ టౌన్, మే7: టీఎస్ ఎన్పీడీఎసీఎల్ పరిధిలోని 16 సర్కిల్స్‌లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈదురుగాలులతో కురుస్తున్న వర్షం నేపథ్యంలో సీఎండీ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ ఒక్క సిబ్బంది విధిగా హెడ్‌క్వార్టర్‌లో ఉండి సేవలందించాలన్నారు. మెన్ అండ్ మెటిరియల్‌ను సిద్ధం పెట్టుకోవాలన్నారు. అత్యవసరం ఉంటే వెంటనే స్పందించేలా ముందుస్తు ఏర్పాట్లు చేసుకొని ఉంచుకోవాలన్నారు. గోదావరి తీరప్రాంతాలైన ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్ పరిసర ప్రాంతాల్లోని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలు లేకుండా సరఫరా అందించాలన్నారు. అంతరాయాలు ఏర్పడితే ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్‌కు సంబంధించిన వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎస్పీఎం షెడ్లలో ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరు పెంచుకొని, రోలింగ్ స్టాక్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానికంగా ఉన్న సమస్యలను వెంటనే కార్పొరేట్ ఆఫీస్‌లోని కంట్రోల్ రూమ్‌కు చేరవేయాలన్నారు. జిల్లా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలపై టోల్‌ఫ్రీ నెంబర్ 18004250028 లేదా 1912 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.



ఫిర్యాదులు అందితే వెంటనే స్పందించాలి

» ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్


మీడియా సెంటర్‌లో ఎంసీఎంసీకి సంబంధించిన రికార్డులు పరిశీలిస్తున్న బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

హనుమకొండ కలెక్టరేట్, మే 7: ఎన్నికలకు సంబంధించి ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులు అందితే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, 1950, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, సి విజిల్, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, వీడియో సర్వేలెన్స్ టీం మానిటరింగ్ సెల్‌లను మంగళవారం బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ పరిశీలించారు.

ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి.. వాటికి తీసుకున్న చర్యలు.. సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, సి విజిల్‌కు ఎలాంటి ఫిర్యాదులు అందాయి, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ మానిటరింగ్ ఎలా జరుగుతుందనే వివరాలు ఎన్నికల అబ్జర్వర్‌కు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలకు సంబంధించిన రికార్డులను అబ్జర్వర్ తనిఖీ చేశారు. అదేవిధంగా మీడియా సెంటర్‌లో చేసిన ఏర్పాట్లను బండారి స్వాగత్ రణ్వీర్ చంద్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఎంసీఎంసీకి సంబంధించిన రికార్డులను వారు పరిశీలించారు. మీడియా సెంటర్‌తో పాటు కంట్రోల్‌రూమ్‌లో ఏర్పాటు చేసిన వివిధ విభాగాల పనితీరు బాగుండటంతో అబ్జర్వర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

నేను పక్కా లోకల్

» కడియం శ్రీహరి డూప్లికేట్ దళితుడు
» దమ్ముంటే నా భూకబ్జాలు నిరూపించాలి
» వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్


మాట్లాడుతున్న వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్

వడ్డెపల్లి, మే 7: కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్యది గుంటూరు, బీ ఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ది కరీంనగర్ లోక్‌సభ పరిధి అని, తాను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్లు గ్రామానికి చెందిన వ్యక్తినని వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. మంగళవా రం బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ద ప్రెస్'లో ఆయన మాట్లాడారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మే కవన్నె పులి అని, కత్తులు కడుపులో పెట్టుకొని తిరుగుతున్న వ్యక్తి అని, ఆయ న వైఖరితో కాంగ్రెస్‌లోనే భయం మొదలైంది అన్నారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత డాక్టర్ తాటికొండ రాజయ్య పదవులను బలవంతంగా గుంజుకొని రాజకీయ సమాధి చేసిన నీచుడు కడియం శ్రీహరి అని విమర్శించారు. అసలు లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్యనా? లేక కడియం శ్రీహరినా.. తేల్చిచెప్పాలని అరూరి రమేశ్ డిమాండ్ చేశారు. తన భూ కబ్జాలపై దమ్ముంటే నిరూపించాలని, ఓటమి భయంతోనే కడియం శ్రీహరి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని వి మర్శించారు. టీడీపీ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడు కడియం శ్రీహరి ఎన్‌కౌంటర్లు చేయించిన దుర్మార్గుడు అని, 30 యేళ్లుగా దళితుల రిజర్వేషన్లు అనుభవిస్తున్న డూప్లికేట్ దళితుడు అని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వర్ధన్నపేట ఎమ్మెల్యేగా తాను మూడోసారి గెలిస్తే మంత్రివర్గంలో పోటీకి వస్తానని తనపై కుట్రలు చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని పేర్కొన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కాంట్రాక్టర్ నుంచి కడియం డబ్బులు దండుకున్నది నిజం కాదా? అని అరూరి ప్రశ్నించారు. ఏ వ్యాపారాలు చేయని కడియం శ్రీహరికి బంగళాలు, ప్లాట్లు ఎలా వచ్చాయో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

వరంగల్ లోక్‌సభకు ఎన్నికయ్యేది తానేనని, కేంద్రంలో ఏర్పాటయ్యేది కూడా మోదీ ప్రభుత్వమేనని అరూరి పేర్కొన్నారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత మామునూరులో ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ, మడికొండలో ఐటీ కారిడా ర్, పాలకుర్తిలో టెక్స్‌టైల్ పార్కు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చే యించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తి వేస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తారనేది దుష్ప్రచారం మాత్రమేనని, దీన్ని ఎవరూ నమ్మవద్దని అన్నారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌తో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అరూరి రమేశ్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన ని ర్వహించిన మీట్ ద ప్రెస్‌లో కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, వివిధ యూనియన్ల నాయకులు బీఆర్.లెనిన్, మెండు రవీందర్, గాడిపెల్లి మధు, గడ్డం రాజిరెడ్డి, బొక్క దయాసాగర్ తోపాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఈవీఎంల కమిషనింగ్ పూర్తి

రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య


రిజిస్టర్లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, మే 7: లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని మూడు రోజులుగా నిర్వహిస్తున్న వరంగల్ లోక్‌సభ పరిధిలోని వరంగల్ జిల్లాకు సంబంధించిన వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల ఈవీఎంల కమిషనింగ్ మంగళవారం పూర్తయినట్లు రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపులు జరిపి, పరిశీలించి ఈవీఎంలను గోదాంలో భద్రపర్చి సీల్ వేసినట్లు తెలిపారు. ఈ ఈవీఎంలను ఈనెల 12న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో సంబంధిత ప్రిసైడింగ్ అధికారులకు ఏఆర్‌ఓలు అందజేస్తారన్నారు. అలాగే కమిషనింగ్‌లో గుర్తించిన డిఫెక్టివ్ ఈవీఎంలు, సింబల్ లోడింగ్ యూనిట్లను సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నుంచి సేకరించి గోదాంలలో భద్రపర్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో సిదం దత్తు, తహసీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ సభకు ఏర్పాట్లు పూర్తి

ఎస్పీజీ ఆధీనంలోకి సభా ప్రాంగణం


సభా ప్రాంగణంలో ఏర్పాట్లు

మిల్స్‌కాలనీ, మే 7: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఖిలావరంగల్ మండలంలోని లక్ష్మీపురంలో జరిగే బీజేపీ వరంగల్ జనసభకు హాజరవనున్నారు. ఈ సభ కోసం ఏర్పాట్లు పూర్తవగా.. సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా బీజేపీ శ్రేణులు వారం రోజులుగా కృషి చేస్తున్నాయి. వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ నేతృత్వంతో ఆ పార్టీ క్రమశిక్షణ సంఘం కమిటీ రాష్ట్ర చైర్మన్ మార్తినేని ధర్మారావు పర్యవేక్షణలో సభా ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే సభా ప్రాంగణాన్ని ఎస్పీజీ (స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్) మూడు రోజుల కిందటే ఆధీనంలోకి తీసుకొని ప్రధాని రక్షణ చర్యలను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నారు. 27ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభలో లక్ష మంది ప్రజలకు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు హాజరుకానున్నారు. మంగళవారం సభాప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించిన అభ్యర్థి అరూరి రమేశ్.. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలన్నారు.

మోదీ పర్యటన ఇలా...

బుధవారం ఉదయం 8గంటలకు వేములవాడ రాజరాజేశ్వరుడిని దర్శించుకుని అనంతరం అక్కడి సభలో పాల్గొననున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. 10గంటలకు హెలికాప్టర్‌లో మామునూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. నాయకులు స్వాగతం పలికిన అనంతరం 4వ బెటాలియన్ లోపలి నుంచి 10:15కు నేరుగా సభాప్రాంగణానికి చేరుకుని ప్రసంగించి.. మళ్లీ మామునూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుని తిరుగుపయనమవుతారు.

పోలింగ్ సామగ్రిని పరిశీలించిన కమిషనర్


ఇండోర్ స్టేడియంలో పోలింగ్ సామాగ్రిని పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, మే 7: లోక్‌సభ ఎన్ని కలు జరిగే పోలింగ్ కేం ద్రాల్లో ఎన్నికల సామగ్రి తగినంతగా ఉండాలని ఏఆర్‌వో, నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికా రులకు సూచించారు. వరంగల్ నగర పాలక సంస్థ ఇండోర్ స్టేడియ ంలో పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంచిన ఎన్నికల సామగ్రిని కమిషనర్‌తోపాటు సిబ్బంది కలిసి పరిశీలించారు. అక్కడ విధులు నిర్వర్తించే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధిలో 230 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి సరిపడా స్టేషనరీతో పాటు అదనంగా మరికొంత స్టేషనరీ అందుబాటులో ఉంచాలని నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషనరీ నోడల్ అధికారి విజయలక్ష్మి, సూపరింటెండెంట్ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ సూర్యనారాయణ, ఇండోర్ స్టేడియం పర్యవేక్షణాధికారి రవితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన రాకేష్‌రెడ్డి


నామినేషన్ దాఖలు చేస్తున్న రాకేష్‌రెడ్డి

రాంనగర్, మే 7: బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం నల్లగొండ కలెక్టరేట్‌లో మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి రాకేష్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కాగా నామినేషన్ దాఖలుకు ముందు నల్లగొండ-హైదరాబాద్ రోడ్‌లో లక్ష్మీ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించి ర్యాలీగా కలెక్టరేట్ వరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మంత్రి కొండా వర్సెస్ ఎమ్మెల్యే రేవూరి?

» పార్టీలో చేరికల విషయమై వివాదం
» వైరల్ అవుతున్న మంత్రి సురేఖ, ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి ఫోన్ సంభాషణ




గీసుగొండ, మే 7: పార్టీలో చేరికల విషయంలో వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఓ ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ కావటం మంగళవారం తీవ్ర చర్చనీయాంశమైంది. రాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రడం భరత్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. గతంలో కొండా దంపతులకు ముఖ్య అనుచరుడిగా ఉన్న భరత్ ఎన్నికల అనంతరం మళ్లీ కొండా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన చేరిక పట్ల రేవూరి అసంతృప్తితో ఉన్నారని ఆ ఆడియో మేరకు అర్థమవుతోంది. ఆ ఫోన్‌సంభాషణలో మంత్రి సురేఖ మాట్లాడుతూ 'రడం భరత్ అంటే మీకు ప్రాబ్లమా అన్నా.. మా ఆధ్వర్యంలో అతను కాంగ్రెస్‌లో చేరారు. ఎందుకు అతడిని దూరం పెడుతున్నారు. నేను ఒక మినిస్టర్‌ని, భరత్‌ను అవమానపరిస్తే నన్ను అవమాన పరిచినట్టే' అన్నారు. దానికి రేవూరి సమాధానమిస్తూ... 'భరత్ యాటిట్యూడ్ నచ్చటం లేదు, ఎంపీపీ సౌజన్యతోపాటు పలువురు మండల నాయకులు అతడిని వ్యతిరేకిస్తున్నారు' అని సమాధానం ఇచ్చారు. దాంతో 'సౌజన్య సొక్కం కాదు. ఆమెను మేమే ఎంపీపీ చేసిన విషయం మీకు తెలియదా' అని మంత్రి ఎమ్మెల్యేను ప్రశ్నించారు. 'మా ఆధ్వర్యంలో చేరిన భరత్‌ను మీరెందుకు కలుపుకోవటం లేదు' అని నిలదీయగా.. 'ఈ విషయాన్ని ముందే నాకు వివరిస్తే బాగుండేది' అని రేవూరి బదులిచ్చారు.

దానికి స్పందించిన మంత్రి 'పార్టీకి పనిచేస్తామని, పార్టీ సమావేశం కోసం పర్మిషన్ తీసుకున్న భరత్‌పై మీరు ఎందుకు కేసు పెట్టించారు, పార్టీకి నష్టం చేసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్‌ను పార్టీలో ఎందుకు చేర్చుకోవాలనుకుంటున్నారు? ఎందుకు వర్గాలు చేస్తున్నారు' అంటూ రేవూరిని ప్రశ్నించారు. దాంతో 'ఫోన్‌లో ఇవన్నీ మాట్లాడలేం. తరువాత పర్సనల్‌గా మాట్లాడుతాం' అని రేవూరి అంటుండగా.. 'మీరు వర్గాలు చేయాలనుకుంటే నియోజకవర్గం మొత్తంలో మేము కూడా వర్గాలు చేస్తాం' అని సురేఖ ఘాటుగా స్పందించినట్టు ఆ ఫోన్ సంభాషణలో ఉంది.

మారుమోగిన చౌరస్తా

» సీఎం కార్నర్ మీటింగ్‌కు భారీగా హాజరైన జనం
» ఎర్రజెండాలతో కామ్రేడ్ల సందడి



హనుమకొండ కలెక్టరేట్/హనుమకొండ సిటీ/మడికొండ, మే 7: హనుమకొండ చౌరస్తాలో వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా మంగళవారం రాత్రి నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. హనుమకొండ చౌరస్తాలో కార్నర్‌మీటింగ్‌ను పురస్కరించుకుని గిరిజనులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్ పార్టీకి వామపక్ష పార్టీలు మద్దతు ఇస్తున్న నేపథ్యంలో సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు తమ జెండాలు పట్టుకుని హనుమకొండ చౌరస్తాలో సందడి చేయడంతో చౌరస్తా ప్రాంతమంతా ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. సీఎం కార్నర్ మీటింగ్‌ను పురస్కరించుకుని పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో అశోకా టాకీస్ జంక్షన్, హనుమకొండ బస్‌స్టేషన్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, అంబేద్కర్ జంక్షన్ సమీపంలో ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు సుమారు 30 నిమిషాల పాటు ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు.

వరంగల్‌కు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ

వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ మంజూరు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హనుమకొండలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సీఎం మాట్లాడుతూ.. ఈ మేరకు డీపీఆర్‌ను సవరించి తనకు సమర్పించిన అనంతరం ప్రక్రియను వెనువెంటనే చేపడతామని వెల్లడించారు. వరంగల్ ప్రజలకు ఈ హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు. వరంగల్‌కు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ప్రతిపాదనను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి రేవంత్‌రెడ్డికి తెలియచేయగా ఆయన వెంటనే స్పందిస్తూ ప్రకటించారు.

25 నిమిషాల ప్రసంగం

కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 25 నిమిషాల పాటు ప్రసంగించారు. 7:53 గంటలకు ఆయన ప్రచార వాహనంపైకి ఎక్కారు. 8:17 గంటలకు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ప్రకటనతో ప్రసంగాన్ని ముగించారు. ప్రసంగం మధ్యలో హనుమకొండ చౌరస్తా మజీద్‌లో నమాజు జరుగుతుండడంతో రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని కొద్దినిమిషాల పాటు నిలిపివేశారు.

మడికొండలో రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

హనుమకొండలో జరిగే కార్నర్ మీటింగ్‌కు వెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతించారు. ఈ సందర్భంగా సీఎం పార్టీ నాయకులకు అభివాదం చేసి నగరానికి వెళ్లారు. సీఎంకు స్వాగతం పలికిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రవిందర్, నర్మెట వెంకటరమణాగౌడ్, గంగుల శ్రీనివాస్‌రెడ్డి, కుర్ల మోహన్, బిల్ల రవిందర్ ఉన్నారు.

తల్వార్ తిప్పిన మంత్రి కొండా సురేఖ

హనుమకొండ కలెక్టరేట్, మే 7: హనుమకొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీఎం కార్నర్ మీటింగ్‌కు ముందు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తల్వార్ చేత పట్టుకుని సందడి చేశారు. కొండా సురేఖను చూసిన అభిమానులు జై కొండా.. అంటూ నినాదాలు చేయడంతో సురేఖ తల్వార్ పట్టుకుని కొంత సేపు సందడి చేశారు.



వరంగల్‌కు బీజేపీ చేసిందేమీ లేదు : మంత్రి సీతక్క



హనుమకొండ కలెక్టరేట్, మే 7: గడిచిన పదేళ్ల బీజేపీ పాలనలో వరంగల్‌కు చేసిందేమీ లేదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టజీవుల పార్టీ అని, కాంగ్రెస్‌ను నమ్ముకున్న ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాబోయే రోజుల్లో వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. మే 13వ తేదీన జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

వరంగల్‌ను అభివృద్ధి చేస్తా..

కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య



వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలు ఆదరించి గెలిపించాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కోరారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో పని చేయడానికి రాజకీయాలలోకి వచ్చానని, డాక్టర్‌గా ఎంతో మంది పేద ప్రజలకు సేవ చేశానన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.

సీఎం వస్తున్నాడనే వర్షం పడింది

వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

సీఎం రేవంత్ రెడ్డి వరంగల్‌కు వస్తున్నాడనే వర్షం పడిందని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. ఎంతో మంది రాజకీయ నాయకులు ఈ రోడ్లపై తిరుగుతూ చేయలేని హామీలు ఇచ్చారని, అలాంటి నాయకులు తిరిగిన ఈ రోడ్లు కలుషితమయ్యాయన్నారు. వరుణ దేవుడు వర్షం కురిపించి రోడ్లను శుభ్రం చేశాడని అన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్‌కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తెచ్చుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.



కబ్జాకోరులకు ప్రజలు బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్‌లో ఎక్కడ చూసినా భూములన్నీ కొందరు నాయకులు కబ్జా చేశారని, అలాంటి కబ్జాకోరుల నాయకులకు ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అలాంటి కబ్జాకోరుల ఆగడాలు నడిచాయని, కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో కబ్జాకోరులంతా ఇతర రాష్ట్రాల్లో తిరుగుతున్నారన్నారు. హనుమకొండ నగరాన్ని కొన్నిరోజుల్లోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపిస్తే మనం ఎన్నో పనులు చేయించుకోవచ్చన్నారు.

బీజేపీ గెలిస్తే మణిపూర్ మంటలు పునరావృతం

» రాజకీయ, ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్


సదస్సులో మాట్లాడుతున్న పరకాల ప్రభాకర్

సుబేదారి, మే 7: దేశంలో మరోసారి బీజేపీ గెలిస్తే మణిపూర్ మంటలు దేశమంతా ఆవహిస్తాయని రాజకీయ, ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండ సుబేదారిలోని అసుంత భవన్‌లో భారత్‌బచావో హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎం.వెంగల్‌రెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజకీయ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరామ్, గాదె ఇన్నయ్య హాజరయ్యారు.

ఈ సందర్భంగా పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు బీజేపీకి, భారత ప్రజలకు మధ్య జరగబోయే సంఘర్షణ అని, బీజేపీని ఓడించి లౌకికవాదాన్ని రక్షించాలన్నారు. ప్రజా సంఘాలు మాత్రమే దేశాన్ని రక్షిస్తాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగం 63 శాతం పెరిగిందన్నారు. ప్రజల్లో మత విద్వేషాలు పెరుగుతున్నాయని, అవి తొలగించడానికి కొన్ని ఏళ్ళు పడుతుందన్నారు. బీజేపీ గెలిస్తే భవిష్యత్తులో ఎన్నికలు ఉండవని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎలక్టోరల్ బాండ్లు అతిపెద్ద అవినీతి

బీజేపీ ఎలక్టోరల్ బాండ్లతో అతిపెద్ద అవినీతికి పాల్పడిందని విమర్శించారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని బీజేపీని ఓడించి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఉత్తర తెలంగాణ నుంచే ఉద్యమాలన్నీ తెలంగాణ మొత్తం ప్రవహిస్తాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకానికి పెట్టి, సైనికులను కూడా కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకటనారాయణ, రియాజ్, తిరుపతయ్య, భారత్ బచావో రాష్ట్ర బాధ్యుడు జైసింగ్ రాథోడ్, జిల్లా చైర్మన్ ప్రవీణ్, మార్క శంకర్‌నారాయణ పాల్గొన్నారు.

సీతారాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి : బీజేపీ


నెహ్రూసెంటర్‌లో ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్ తరుపున ప్రచారం చేస్తున్న అజ్మీర ప్రియాంక

మహబూబాబాద్ రూరల్, మే 7 : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ తరుపున ఆయన కోడలు ప్రియాంక మానుకోట పట్టణంలో మంగళవారం ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ బీజేపీకి ఓటువేసి గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు సీతారాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సీతారాంనాయక్ గతంలో మానుకోట ఎంపీగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని, ప్రజలు మరో సారి ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి, క్యాముపల్ శ్యాంసుందర్‌శర్మ, ఆకుల శ్రీనివాస్, ఓర్సు పద్మావతి, రేష్మా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయసంకల్ప యాత్రను సక్సెస్ చేయాలి

● తొర్రూరు : బీజేపీ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోరుతూ ప్రధాని మోదీ హాజరవుతున్న వరంగల్‌లో జరిగే విజయసంకల్ప యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ అన్నారు. అరూరి గెలుపు కోరుతూ తొర్రూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా అరూరి గెలుపు ఖాయమైందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు స్థానికేతరులు అని, బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ వరంగల్ ముద్దు బిడ్డ అని తెలిపారు. అరూరి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు పల్లెకుమార్, రాజ్ కుమార్, వినయ్ శర్మ, నవీన్, సంతోష్, శివ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

● మహబూబాబాద్ రూరల్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దార ఇందు భారతి అన్నారు. మహబూబాబాద్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలంటే మోదీని మూడోసారి ప్రధానిగా చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి బరిలో ఉన్న అజ్మీరా సీతారాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి, రాజేష్, ప్రభాకర్‌రెడ్డి, సురేష్, మల్లేష్ పాల్గొన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం

కేసముద్రం, మే 7 : కేసముద్రం స్టేషన్ జడ్పీహైస్కూల్ 1990-91 టెన్త్‌బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహితురాలైన సింగ్ జ్యోతి భర్త వెంకటేశ్వర్లుకు రూ.50వేల ఆర్థిక సహాయాన్ని ఖమ్మంలో మంగళవారం అందించారు. ఇటీవలె రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెంకటేశ్వర్లుకు వైద్య చికిత్స నిమిత్తం ఈ సహాయం అందించినట్లు ఆ బ్యాచ్ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో తాటికొండ కిషోర్, నల్ల కిరణ్, సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గంట బాలకృష్ణారెడ్డి, మునికుంట్ల కన్నయ్య, పాసికంటి శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్‌రెడ్డి, కళావతి, ఉష, తులసి, జి.జ్యోతి, శోభ, ఎస్.జ్యోతి, నిహారిక పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే సుస్థిర అభివృద్ధి

● ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ రాంచంద్రునాయక్

సీరోలు, మే7 : కాంగ్రెస్ పాలనలోనే సుస్థిర అభివృద్ధి జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. సీరోలు మండల కేంద్రంతో పాటు కొత్తూరు (సి), తాళ్లసంకీస, ఉప్పరగూడెం, కాంపల్లి, చిలుకోయలపాడు, అందనాలపాడు, మన్నెగూడెం గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ చేతిగుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ప్రధానిగా రాహుల్‌గాంధీ, బలరాంనాయక్ కేంద్రమంత్రి కావడం ఖాయమన్నారు. సీరోలు మండల అధ్యక్షుడు కొండపల్లి కర్ణాకర్‌రెడ్డి, కురవి జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ వెడవెల్లి వెంకట్‌రెడ్డితో పాటు ఆయన వర్గీయులు 150 కుటుంబాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తూరు (సి), తాళ్లసంకీస, చిలుకోయలపాడు గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాచంద్రునాయక్

ఆయా సమావేశాల్లో రాష్ట్ర ఫైనాన్స్‌కమీషన్ సభ్యులు మాలోతు నెహ్రూనాయక్, వెడవెల్లి హర్షవర్ధన్‌రెడ్డి, బుడిగం లక్ష్మీనారాయణ, ఇస్లావత్ పార్వతి, కాలం రవీందర్‌రెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, కామ సంజీవరావు, ఇనుగుర్తి సుధాకర్, కొప్పుల వెంకట్‌రెడ్డి, శ్యామల రంగమ్మ, ఊడుగుల వెంకన్న, వేల్పుల శ్రీను, మడికంటి నర్సయ్య, బోడ రమేష్, బానోత్ రాము, వెంకన్న, రామదాస్, రవికుమార్, మక్కల వీరన్న, బొల్లికొండ నాగన్న పాల్గొన్నారు.

16లోగా ఎస్సెస్సీ అడ్వాన్స్ పరీక్ష ఫీజు చెల్లించాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే 7 : పదో తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫీజు ఎలాంటి అపరాధ రుసుములేకుండా ఈనెల 16వ తేదీ వరకు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మంగళవారం తెలిపారు. ఎస్సెస్సీలో 1 నుంచి 3 సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు రూ. 110, 4 నుంచి 6 సబ్జెక్టులకు రూ.125 ఫీజు చాలాన్ ద్వారా చెల్లించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఫీజు చెల్లించిన ఎన్ఆర్‌లను ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈనెల 20వ తేదీ నాటికి అందజేయాలని ఆయన సూచించారు. అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3వ తేదీ నుంచి 13 వరకు జరుగుతాయని డీఈవో పేర్కొన్నారు. పరీక్షల ప్రారంభానికి రెండురోజులకు ముందుగా రూ.50 ఆలస్య రుసుముతో చెల్లించవచ్చన్నారు. ఇతర వివరాలకు ఏసీజీఈ మందుల శ్రీరాములు సెల్ నెంబర్ : 98497 61012 ను సంప్రదించాలన్నారు.

కర్షకుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు

మహబూబాబాద్ అగ్రికల్చర్, మే 7 : జిల్లాలో ఎట్టకేలకు రైతు భరోసా (రైతు బంధు) నిధులు సోమవారం సాయంత్రం నుంచి రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. ఐదెకరాల నుంచి పైబడిన రైతుల ఖాతాల్లో ఈ డబ్బులను వేస్తున్నారు. యాసంగిలో 2,14,685 మంది రైతులకు అర్హులుగా తేల్చారు. అందులో 1,80,298 మంది రైతులకు రూ.141.16 కోట్లు గత కొద్ది రోజుల క్రితం వరకు జమ అయ్యాయి. తర్వాత ఆ నిధులు ఆగిపోయాయి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఈ రైతుభరోసా నిధులు ఐదెకరాలకు పైనుంచి ఆపై ఉన్న ఎకరాల రైతులకు పడుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు 1,94,063 మంది రైతులకు రూ.170.36 కోట్లు పడ్డాయి. అంటే 13,765 మంది రైతుల ఖాతాల్లోకి ఈ రెండు రోజుల్లో జమయ్యాయి. ఇంకా 20,622 మంది రైతులకు నిధులు జమ కావాల్సి ఉంది.

డోర్నకల్‌లో రూ.3లక్షల నగదు పట్టివేత

డోర్నకల్, మే 7 : ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.3 లక్షల నగదును పట్టుకున్నట్లు సీఐ ఉపేందర్‌రావు మంగళవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం. జిల్లాలోని గార్ల మండల కేంద్రానికి చెందిన ఆర్.ఆశీష్ అనే యువకుడు ఖమ్మం నుంచి ద్విచక్రవాహనంపై గార్లకు వెళ్తున్నాడు. డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఆశీష్ ద్విచక్రవాహనంలో రూ.3 లక్షల నగదు లభ్యమైంది. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో డబ్బులను స్వాధీనం చేసుకుని, సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

గంజాయి స్వాధీనం

● కేసముద్రం : కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో ముగ్గురు వ్యక్తుల నుంచి 1.1కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు. ఇనుగుర్తికి చెందిన చీదురు హరీష్, నాగెల్లి వెంకటప్రసాద్, బేతమల్ల మనోహర్‌లు అనుమానాస్పదంగా కవర్‌లో రూ.27 వేల 5వందల విలువైన 1.1కిలోల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ గంజాయిని దంతాలపల్లికి చెందిన రాణాప్రతాప్ వద్ద కొనుగోలు చేసి వరంగల్‌కు తరలిస్తున్నారని ఎస్సై తెలిపారు. గంజాయిని సీజ్ చేసి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.


పది లీటర్ల గుడుంబా పట్టివేత

● డోర్నకల్, మే 7 : గుడుంబా తయారుచేసి విక్రయించేందుకు తీసుకువెళ్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సంతోష్‌రావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. డోర్నకల్ మండలం పకీరాతండా గ్రామపంచాయతీ పరిధిలో తులిస్యాతండాకు చెందిన ఉమ అనే మహిళ ఇంటివద్ద గుడుంబా తయారు చేసి విక్రయించేందుకు 10 లీటర్ల గుడుంబాను తీసుకువెళ్తోంది. అదే సమయంలో పోలీసులు పెట్రోలింగ్‌కు రాగా, వారిని చూసి భయాందోళనకు గురైంది. అనుమానంవచ్చిన పోలీసులు ఆమె వద్ద తనిఖీ చేయగా 10 లీటర్ల గుడుంబా లభ్యమైనట్లు పేర్కొన్నారు. దానిని స్వాధీనం చేసుకుని సదరు మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్‌రావు తెలిపారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం


ఆటోను స్వాధీనం చేసుకున్న పోలీసులు

కొత్తగూడ : అక్రమంగా తరలిస్తున్న నాలుగున్నర క్వింటాల పీడీఎస్ బియ్యంను పోలీసులు పొగుళ్లపల్లిలో స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం. పొగుళ్లపల్లిలో పోలీసులు వాహనాల తనికీలు చేపట్టారు. ఆటోను పరిశీలించగా నాలుగున్నర క్వింటాల పీడీఎస్ బియ్యంను, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నర్సంపేట గ్రామానికి చెందిన పులిగిల్ల భాస్కర్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు ఎస్సై దిలీప్ తెలిపారు.



WANTED DRIVERS
★ భవాని ఖార గార్రైకులలో పని చేయడానికి DCM & బొలెరో డ్రైవర్స్ కావలెను. PHONE CALL TIMINGS : 11 AM to 6 PM. Cont. No.9396991649.
AJW-5869

WANTED
★ Wanted Teachers & Telecallers to teach 8th - 10th Maths (4 hours/day). Salary : 10,000/- Summer Program. Near KUC, HNK. Cont : 9849157056
AJW-188084

WANTED
★ Required Tele Callers & Feild Executives / Preff DRA Certified Candidates. Good Salary + Incentives for authorised collection agency for HDFC Bank (Warangal). Cont : 6302118582, 8247236420
AJW-188042

WANTED
★ Wanted Female B.Com Graduates (Studying / Completed) to work in O/o. CA, G. Ravi Kumar, Warangal. Typing Knowledge is prefferable. Cont : 7997451480, 7036088251
AJW-5879

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్లాట్లు, భూములు అమ్మబడును / కొనబడును
★ ములుగు రోడ్డు ఆరేపల్లి NSR & ప్రతిమ హాస్పటల్‌కు అతి సమీపంలో ప్లాట్లు మరియు భూములు అమ్మబడును మరియు కొనబడును. సంప్ర॥ 9281131001
AJW-3876

NEW HOUSE & PLOT FOR SALE
★ కొత్త ఇండిపెండెంట్ 2 BHK ఇల్లు సిద్ధంగా ఉంది మరియు లక్ష్మీ మెగా టౌన్‌షిప్, దేశాయిపేట వరంగల్‌లో N/F ఓపెన్ ప్లాట్ అమ్మకానికి వుంది. సంప్ర॥ 9949529988
AJW-7096

LEASE / RENT
★ జులైవాడలో 1st Floor 2400 Sft. (5 Rooms + 3 Halls) కిరాయికి ఇవ్వబడును. Suitable for Offices, Hostels, etc., Cont : 9959726765
AJW-188030

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

ఎంపీ గెలుపు కోసం కృషి చేయాలి

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు రూరల్, మే 7 : వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కొత్తపాత తేడా లేకుండా అందరూ సమిష్టిగా కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జిల్లా రైతుకోఆర్డినేటర్, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అనుచరుడు, తొర్రూరు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రామసహాయం కిషోర్‌రెడ్డి మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వెల్లికట్టె గ్రామ శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పార్టీ చేరికల సమావేశంలో రామసహాయ కిషోర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ వెల్పుల అంజలి ఐలయ్య, ఉప సర్పంచ్ రామలింగంతో పాటు కంతాయపాలెం, సోమారపుకుంటతండా, మడిపల్లి గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సైనికులు సత్తా చాటాలని వరంగల్‌లో ఎంపీగా కడియం కావ్య, దేశ ప్రధాని రాహుల్‌గాంధీ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మునిసిపల్ చైర్మన్ రామచంద్రయ్య, హమ్యానాయక్, తిరుపతిరెడ్డి, కందాడి అశోక్‌రెడ్డి, పయ్యావుల ప్రవీణ్‌యాదవ్, యాకుబ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


కిషోర్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్

కొత్తగూడ, మే 7 : మండలంలోని వేలుబెల్లి, పోలారం, బత్తులపల్లి, తాటివారివేంపల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్లను మంగళవారం ఎన్నికల కమిషన్ జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, ములుగు అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌లలో ఓటర్లు ఎంతమంది ఉన్నారని తెలుసుకున్నారు. గతంలో పోలైన ఓటింగ్ శాతం గూర్చి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు., పోలింగ్ స్టేషన్‌లో సదుపాయలను పరిశీలించారు. షాడో పోలీస్‌స్టేషన్‌ల వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, తహసిల్దారు రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, సీఐ బాబురావు, కొత్తగూడ, గంగారం ఎస్సైలు దిలీప్, రవికుమార్, ఆర్ఐ పరమేష్ పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఉచిత శిక్షణ శిబిరాలు

● వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే 7 : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది ప్రవీణ్‌గౌడ్ అన్నారు. మహబూబాబాద్‌లో కొనసాగుతున్న ఉచిత వేసవి క్రికెట్ శిక్షణ శిభిరాన్ని వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి చాగంటి శ్రీనివాస్‌తో కలిసిందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానుకోటలో క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో 150 మంది క్రీడాకారులు పాల్గొనడం అభినందనయాయని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానుకోట క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు అజయ్‌సారధిరెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, సదాశివ్, అభినవ్, వినయ్, సవీన్‌రెడ్డి, మురళీ, సంతోష్, వెలిశాల కుమారస్వామి పాల్గొన్నారు.

కేసీఆర్‌ది దూరదృష్టి పాలన : ఎర్రబెల్లి

ఐనవోలు, మే 7: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ దూరదృష్టితో పాలనచేస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దొంగబుద్ధితో పాలనచేస్తూ ప్రజలను వంచిస్తున్నాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని ఐనవోలు, పంథిని, కక్కిరాలపల్లి, నందనం, రాంనగర్, ఒంటిమామిడిపల్లి, పున్నేలు ఎంపీటీసీ స్థానాల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ ఇన్‌చార్జులు, ముఖ్యకార్యకర్తల సమావేశాలు మంగళవారం జరిగాయి.

ఈ సమావేశాల్లో పాల్గొన్న దయాకర్‌రావు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలతో మభ్యపెట్టి గెలిచిన విషయం ప్రజలకు ఐదునెలల్లోనే తెలిసిపోయిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, వ్యవసాయ ఫలాలను అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి తప్పుచేశామని ప్రజలు గుర్తించారన్నారు. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్‌కు పట్టం కట్టడానికి సిద్ధమయ్యారని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ 50వేల పైచిలుకు మెజారిటీతో గెలుస్తున్నాడని, అదేవిధంగా రాష్ట్రంలో 11 స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తున్నట్లు సర్వేల ద్వారా తెలిసిందని చెప్పారు. తాను ఒకసారి ఓడిపోతేనే తనకు మెదడులేదంటున్న కడియం.. నాలుగు సార్లు ఓడిపోయిన ఆయనను ఏమనాలో చెప్పండంటూ అడిగారు. కడియం శ్రీహరి చదువుకు తన తండ్రి డబ్బులు పెడితే.. తాను డబ్బులు పెట్టి ఆయనను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఎమ్మెల్యేను చేశానన్నారు. అలాంటిది తననే విమర్శిస్తున్నాడని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కడియం శ్రీహరికి ఏం తక్కువ చేసిందని ఎర్రబెల్లి ప్రశ్నించారు. ఎంపీ, ఎమ్మెల్సీ ఉప ముఖ్యమంత్రి పదవి, ఎమ్మెల్యే పదవులు అందించడమే కాకుండా ఆయన కూతురుకు ఎంపీ టికెట్ ఇచ్చి మూట ఇచ్చిందన్నారు. దాన్ని పట్టుకొని పోయి పార్టీ ఫిరాయించిన మోసగాడని విమర్శించారు. అరూరి రమేష్‌కు రెండు సార్లు ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అవకాశం కల్పిస్తే భూ కబ్జాలకు పాల్పడి రూ.వందల కోట్లు సంపాదించుకొని పార్టీ ఫిరాయించాడని దయాకర్‌రావు ఆరోపించారు. ఈ ఎన్నికల్లో అతడికి ఓటమి తప్పదన్నారు. కడియం, అరూరిలు ద్రోహులని, వీరికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

ఆరు నెలల్లో సర్కారు కూలడం ఖాయం

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు మాసాల్లో కూలిపోవడం ఖాయమని ఎర్రబెల్లి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డిపై అసంతృప్తితో ఉన్నారని, వారిని బీజేపీ తమవైపు తిప్పుకొని బీఆర్ఎస్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. యేడాది తర్వాత ప్రభుత్వం కూలిపోయి మళ్లీ ఎన్నికలు వస్తాయని జోస్యం చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒక బ్రోకర్ అని.. తెల్లారితే తన ఇంటికి వచ్చి అన్నా.. అన్నా.. అంటూ తిరిగేవాడని తెలిపారు. నిజాయితీగా ఉంటే పైసలు సంపాదించలేమని దందాలు చేసేవాడన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే అయిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని.. ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తాను మంత్రిని మాత్రమే అయ్యానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఏది అమలు కావడం లేదని, ఒక ఆర్టీసీ బస్సులను మాత్రమే తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో అప్పులఊబిలో ఇరుక్కుపోయి ఆర్టీసీ బస్సులను కూడా ప్రభుత్వం నడుపలేదన్నారు

వర్ధన్నపేట ప్రజలను కాపాడుకుంటా..

వర్ధన్నపేట తన అడ్డా అని దయాకర్‌రావు అన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఇక్కడి ప్రజలు గెలిపించారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కక్షకట్టి తనను రాజకీయాల నుంచి దూరం చేయడానికి వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఎస్సీ రిజర్వుడు స్థానంగా మార్పించాడని విమర్శించారు. ఆ సమయంలో తనను పాలకుర్తి ప్రజలు అక్కున చేర్చుకుని మూడుసార్లు గెలిపించారన్నారు. గత ఎన్నికల్లో తనను ఓడించి ఇప్పుడు పెదవి కరుచుకుంటున్నారన్నారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాన్ని ఇస్తే రానున్న రోజుల్లో వర్ధన్నపేటనే తన అడ్డాగా మార్చుకుంటానన్నారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్నందున కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ఒంటిమామిడిపల్లి, పున్నేలు, ఐనవోలు గ్రామాల్లో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. మండల ఇన్‌చార్జి గుజ్జ గోపాల్‌రావు, జడ్పీ కోఆప్షన్ ఉస్మాన్‌అలీ, వైఎస్ ఎంపీపీ తంపుల మోహన్ పాల్గొన్నారు.

బీజేపీని నిలువరించాలి : టీపీజేఏసీ

మహబూబాబాద్ టౌన్, మే 7 : పదేళ్ల పాలనలో ప్రజాసమస్యలను విస్మరించి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీని నిలువరించాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) రాష్ట్ర కోకన్వీనర్ షైన శ్రీనివాస్ అన్నారు. గత పదేళ్లమోదీ ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసాలతో రూపొందించిన కరపత్రాలను మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియం, కురవి మండలం కంచర్ల గూడెంతండా, మహబూబాబాద్ మండలం మల్యాలలో మంగళవారం ఆవిష్కరించి ప్రజలకు వివరించారు. టీపీజేఏసీ జిల్లా కన్వీనర్ మామిడాల సత్య నారాయణ, పట్టాభి లక్ష్మయ్య, షేక్. జానీ, రవికుమార్, శ్రీనివాసులు, రాధాకృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

ఓటు విలువను తెలుసుకోండి : డీఎస్పీ

డోర్నకల్, మే 7 : లోక్‌సభకు 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. డోర్నకల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అందనాలపాడులో సోమవారం రాత్రి ఓటుహక్కుపై కళాజాత నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

● డోర్నకల్ మండలం ఉయ్యాలవాడలో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎవరైన అల్లర్లు, ఘర్షణలకు పాల్పడితే ఎంత టివారైన ఊపేక్షించేది లేదన్నారు. డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు, ఎస్సైలు సంతోష్‌రావు, తిరుపతి పాల్గొన్నారు.

పినిరెడ్డిగూడెంలో మహిళ మృతి

గార్ల, మే 7 : మండలంలోని పినిరెడ్డిగూడెంలో ఓ మహిళ అనుమానాస్పదంగా మృతి ఈ ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. పినిరెడ్డిగూడెంకు చెందిన భూక్యాజ్యోతి (35) మామిడి పండ్ల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. మూడురోజు మామిడికాయలు కోయడానికి కూలీ పనులకు పోతోంది. దీంతో ఈరోగ్యం క్షీణించి ఒక్కసారి కుప్పకూలిపోవడంతో ఆమెను గార్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందిందని డాక్టర్ నిర్ధారించారు. దీనిపై డాక్టర్ హనుమంతరావును వివరణ కోరగా.. జ్యోతి మృతదేహన్ని బట్టిచూస్తే సాధారణ జబ్బులతో మరణించి ఉంటుందన్నారు. మృతురాలుకు భర్త ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.


వేంకటేశ్వరుడి ఆలయ హుండీల లెక్కింపు

మరిపెడ, మే 7 : మరిపెడ మాకుల వెంకటేశ్వరుడి ఆలయ హుండీలను ఎండోమెంట్ అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చకులు మంగళవారం లెక్కించారు. వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన హుండీలలో భక్తులు రూ. 3,31,575లను కానుకలుగా సమర్పించుకున్నారు. ఈ లెక్కింపును జిల్లా ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ కవిత పర్యవేక్షించారు. ఆలయ అనువంశిక చైర్మన్ ఎన్‌సీహెచ్ రామానుజాచార్యులు, ఈవో వేణుగోపాల్, ధర్మకర్త రంగారెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు తప్పనిసరి పాటించాలి

● జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్‌సింగ్ సూచించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికా రులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 13న జరిగే పోలింగ్ ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్, విద్యుత్, తాగునీటి వసతికి సంబంధించి నోడల్ అధికారుల ద్వారా ఎన్నికల పనులు మే 10 వరకు పూర్తి చేయాలని చెప్పారు. పోలింగ్‌కు ముందు చేయాల్సిన వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ తర్వాత చేయాల్సిన ట్రాన్స్‌పోర్టు అంశాలపైన చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు, ఎన్నికల నియమావళి ననుసరించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతీ ఒక్క నోడల్ అధికారి వారికి కేటాయించిన విధులను మరొక సారి క్షుణ్ణంగా పరిశీలించుకుని, ఎలాంటి కంప్లైట్ రాకుండా చూడాలని, ఏదైనా ఫిర్యాదు వచ్చినట్లైతే చర్యలు ఉంటాయన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ మాట్లాడుతూ ఈవీఎం భద్రత, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధి విధానాలను నోడల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పొ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అద్వైత్‌కుమార్‌సింగ్

స్ట్రాంగ్‌రూంను పరిశీలన

ఎన్నికల నిర్వహణలో భాగంగా మానుకోట పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్ పరిశీలించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూం, డిస్ట్రిబ్యూషన్‌సెంటర్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్‌రూం నిర్వహణ, మౌళిక సదుపాయాల కల్పనను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటిస్తూ ఎన్నికల నియమావళిని అనుసరించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాంనాథ్‌కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పొ, ఎం.డేవిడ్, ఆర్డీవో అలివేలు, ఏఎస్పీ చెన్నయ్య, జిల్లా అధికారులు నర్మద, హరిప్రసాద్, మరియన్న, సురేష్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈదురుగాలుల బీభత్సం

(5వ పేజీ తరువాయి)


కేసముద్రం-మహబూబాబాద్‌ల మధ్య ఉన్న పెనుగొండ క్రాస్‌రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై కూలిన చెట్టు

నూనావత్ లాలు-కవిత రేకులషెడ్డు పైకప్పు లేచిపోయింది. గూడూరు మండలంలో వర్షంతో పాటు బలమైనగాలులు వీచాయి. నెక్కొండ-గూడూరు ఓ భారీ వృక్షం రోడ్డుపై కూలడంతో అదే సమయంలో బైక్‌పై వెళ్తున్న సిద్దు అనే యువకుడిపై కొమ్మలు పడడంతో గాయాలయ్యాయి. ఆ యువకుడిని వరంగల్ ఆస్పత్రికి తరలించారు. కొత్తగూడ మండలంలో 15నిమిషాలపాటు వర్షం కురిసింది. చిన్నగూడూరు మండలంలో వీచిన గాలిదుమారానికి చెట్లు కూలిపోయాయి. దంతాలపల్లి, డోర్నకల్, మరిపెడ, నెల్లికుదురు, పెద్దవంగర మండలాల్లో బలమైన గాలులు వీచాయి. డోర్నకల్ మండలంలో మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. తొర్రూరు మండలంలో ఈదురు గాలులతో అక్కడక్కడా చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. కొనుగోలుకేంద్రాల్లో ఉన్న ధాన్యం రాశులపై రైతులు టార్పాలిన్‌లు కప్పుకుని, వడ్లను తడవకుండా కాపాడుకున్నారు.

రోడ్డుపై పడిన చెట్లను తొలిగించిన ఎస్సై

మహబూబాబాద్ రూరల్ : మానుకోట నుంచి చిన్నగూడూరు వైపువెళ్లే రోడ్డు మార్గంలో వీచిన గాలులకు ప్రధాన రహదారిపై చెట్టు కూలిపడింది. వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ఈ విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై దీపికారెడ్డి ఘటన స్థలానికి చేరుకుని రోడ్డుపై పడిన చెట్టును సిబ్బందితో కలిసి పక్కకు తొలగించారు. దీంతో వాహనాల రాకపోకలు కొనసాగాయి.

‘కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి’

తొర్రూరు, మే 7 : వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో కడియం కావ్య గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కదని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని, అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో అన్ని గామాలు అభివృద్ధి చేస్తామన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కావ్య చేతిగుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు సురేందర్‌రెడ్డి, పెదగాని సోమయ్య, బాపురెడ్డి, జలకం శ్రీను, భిక్షంగౌడ్, సురేందర్, వెంకన్న, అశోక్ రెడ్డి, మధు, అనిత, రాణి, యశోద, నవీన్ పాల్గొన్నారు.